కొనసాగిన గిరిజనుల ఆందోళన

ప్రజాశక్తి-డుంబ్రిగుడ: మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఏకలవ్య పాఠశాల భవన నిర్మాణంకు భూములను దానం చేసిన తమకు ఉద్యోగాలు ఇవ్వాలని ఏకలవ్య పాఠశాల ఎదుట గత నాలుగు రోజులు క్రితం ప్రారంభించిన ఆందోళన ఆదివారం కూడా బాధితులు కొనసాగించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ ఎదుట బాధిత గిరిజన కుటుంబీకులు ఆందోళన చేపట్టారు. భూములు తీసుకునే ముందు ఉద్యోగాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీలను అమలు చేసి తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబీకులు కోరుతున్నారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధిత గిరిజన కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న బాధితులు

అన్ని రంగాల్లోనూ మన్యం ప్రగతి

-కలెక్టర్ దినేష్‌కుమార్
-ఘనంగా గణతంత్ర వేడుకలు
-అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

ఆకట్టుకుంటున్న జిసిసి శకటం

జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్, పిఒ

ప్రజాశక్తి -పాడేరు: అన్ని రంగాల్లో మన్యం ప్రగతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ వెల్లడించారు. తలారిసింగి మైదానంలో ఆదివారం నిర్వహించిన 76వ రిపబ్లిక్ డే సభలో ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు గిరిజన అభివృద్ధికి పునరంకితమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంత స్వాతంత్య్ర సమరయోధుల కుటుంబ సభ్యులకు, ప్రజా ప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలందరికి గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరిజన అభివృద్ధికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు గిరిజనులకు ఆర్థిక తోడ్పాటు అందిస్తూ ఉద్యాన వ్యవసాయ రంగాల్లో అభివృద్ధికి కోట్లది రూపాయలతో పథకాలు చేపట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్య, వైద్యం రవాణా రంగాల్లో గిరిజనుల అభివృద్ధికి నిర్వహిస్తున్న పథకాలను వివరించారు.జిల్లాలో పర్యాటకాభివృద్ధికి 100 కోట్లతో కార్యాచరణ ప్రణాళికలు చేపట్టామని చెప్పారు. ఇందులో భాగంగా స్వదేశీ దర్శన్ పథకం కింద అరకు లంబసింగి ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధికి 50 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ సభలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, ఐటిడిఏ పిఒ అభిషేక్, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, డీఎఫ్ఓ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అందజేశారు.కలెక్టరేట్లో సంయుక్త కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ్ జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు.

ముందుగా కలెక్టరేట్లో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

పాడేరు : స్థానిక తలారి సింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కొయ్యూరు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన క్రీడా విన్యాసం మల్ల కంబ ప్రదర్శన మొదటి బహుమతి గెలుచుకున్నారు. శ్రీ గౌతమి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం, హుకుంపేట మండలం ఉప్ప ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు తృతీయ స్థానాన్ని సొంతం చేసుకున్నారు. ఏజెన్సీలోని 25 పాఠశాలల విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు దేశభక్తి గీతాల నాట్యాలు క్రీడా విన్యాసాలు నిర్వహించారు. ఈ రిపబ్లిక్ డే వేడుకల్లో ఇటీవల ప్రారంభించబడిన మెడికల్ కళాశాల విద్యార్థులు కూడా పాల్గొని ఒక స్కిట్ ప్రదర్శన నిర్వహించి అందర్నీ ఆకట్టుకున్నారు

వ్యవసాయ శకటానికి ప్రథమ బహుమతి

వ్యవసాయ అనుబంధ శాఖలైన ఉద్యానవన శాఖ, సెరికల్చర్ శాఖలు ఏర్పాటుచేసిన శకటానికి ప్రథమ బహుమతి లభించింది. స్త్రీ శిశు సంక్షేమ శాఖ శకటానికి ద్వితీయ బహుమతి, రహదారులు భవనాలు శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన శకటానికి తృతీయ స్థానం లభించింది. వ్యవసాయ శాఖ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ రెడ్ క్రాస్ సొసైటీ, ఐసిడిఎస్, గృహ నిర్మాణ శాఖ, ఏపీ ట్రాన్స్కో, పౌరసరఫరాలు, బ్యాంకులు, రహదారులు భవనాలు, గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖలు సంయుక్తంగా శకటాన్ని ఏర్పాటు చేశారు. అగ్నిమాపక శకటాన్ని ప్రదర్శించారు.

నృత్యం చేస్తున్న విద్యార్థులు

స్టాల్స్ ఏర్పాట్లు

ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. పోలీస్, వైద్యానికి శాఖ, ఐటీడీఏ-డీఆర్డీఏ సంయుక్తంగా వివిధికలపై ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో స్టాల్ ఏర్పాటు చేశారు. కాఫీ బోర్డు, గిరిజన సహకార సంస్థ, ఉద్యానవన శాఖ, అగ్ని ప్రమాదాల నివారణపై స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. కాఫీ బోర్డు స్టాలుకు ప్రథమ బహుమతి, ఉద్యానవన శాఖకు ద్వితీయ బహుమతి, అటవీ శాఖ కు తృతీయ బహుమతి సొంతం చేసుకున్నాయి. ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు, శకటాలకు, స్టాల్స్ బహుమతులను సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అమిత్ బర్దర్, జాయింట్ కలెక్టర్ ఎం జె అభిషేక్ గౌడ, ఐటీడీఏ పీవో వి అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డీఎఫ్ఓ సందీప్ రెడ్డి,డీఆర్ఓ కె.పద్మలత, అధికారులు పాల్గొన్నారు.

గిరిజన జీవితాల్లో వెలుగులు : పిఒ

పాడేరు: సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ గత 50 నుండి గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపుతోందని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి అభిషేక్ స్పష్టం చేశారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఐటిడిఏ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1974 అక్టోబర్ 29న ప్రభుత్వం ఐటిడిఏను ఏర్పాటు చేసిందని చెప్పారు. 2024 అక్టోబర్ 29కి 50 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా పైలాన్ నిర్మించామని అన్నారు. ఐటిడిఏ సేవలతో గిరిజన జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలని, సంపూర్ణ గిరిజన అభివృద్ధి జరగాలన్నారు. అనంతరం ఐటిడిఏ లో వివిధ విభాగాల్లో సేవలందిస్తున్న అధికారులకు, సిబ్బందికి అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు, వి.ఎస్. ప్రభాకరరావు, ఎం. వెంకటేశ్వరరావు, ఐటిడిఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, డిఆర్డిఎ పిడి వి.మురళి, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఎల్ రజిని, ఏపీవో పబ్లిసిటీ పండు రాములు ,జిల్లా వైద్యానికి శాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ జి. డేవిడ్ రాజు, ఏఈలు దుర్గాప్రసాద్, అభిషేక్, కాఫీ ఏడి అప్పలనాయుడు, కాఫీ సిబ్బంది, సహాయ గిరిజన సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

సీలేరు రెగ్యులేటరీ డ్యాం గేట్లు పరిశీలన

పరిశీలిస్తున్న పిఇఎస్ కంపెనీ నిపుణులు రాజు

ప్రజాశక్తి -సీలేరు: సీలేరు జలవిద్యుత్ కేంద్రానికి నీరు అందించే రెగ్యులేటరీ డ్యాం గేట్లును హైదరాబాద్ పిఇఎస్ చెందిన నిపుణులు రాజు ఆదివారం పరిశీలించారు. స్థానిక రెగ్యులేటరీ డ్యామ్ నుంచి జల విద్యుత్ కేంద్రానికి నీరు సరఫరా చేసే గేట్లు 1968లో ఎనిమిది గేట్లతో డ్యామ్‌ను రూపొందించారు. గేట్లు నిర్మాణం చేపట్టే 55 సంవత్సరాలు పైబడడంతో తరచూ సాంకేతిక లోపాలు తలెత్తుతున్నాయి. గుంటవాడ జలాశయంలో నీటిమట్టం 1350 అడుగులకు పైబడి ఉన్నప్పుడు నీటి ఒత్తిడికి 8 గేట్లులలో మూడు గేట్లు ఒక అడుగు కిందకు దిగడం లేదు. గ్రిడ్ డిమాండ్ లేనప్పుడు జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి నిలుపుదల చేస్తారు. అటువంటి సమయంలో రెగ్యులేటర్ డ్యాం దిగువ ప్రాంతం చింతపల్లి క్యాంపు సమీపంలో ఉన్న ఎంబాక్ మెంట్ పైనుంచి నీరు వృధాగా పోతోంది. నీటి ప్రవాహ ఉధృతి ఎక్కువగా ఉన్న పరిస్థితుల్లో చింతపల్లి క్యాంపు గ్రామ గిరిజనులకు ప్రమాదం పొంచి ఉందని స్థానిక ఎస్ఇ, సివిల్ చంద్రశేఖర్ రెడ్డి హైడల్ డైరెక్ట్ సుజియ్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. పొల్లూరు జల విద్యుత్ కేంద్రంలో రెండో దశ నిర్మాణం కోసం పెనస్టాక్ గేట్లు నిర్మాణం పనులు చేస్తున్న పిఇఎస్ కంపెనీ ఇంజనీరింగ్ నిపుణులు రాజును గేట్లు పనితీరు పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఐడల్ డైరెక్ట్ విజయ్ కుమార్ ఆదేశించారు. ఈ మేరకు పిఇఎస్ కంపెనీ నిపుణులు స్థానిక ఇఇ సివిల్ శ్రీనివాసరెడ్డి తో కలిసి ఆదివారం రెగ్యులేటరీ డ్యామ్ గేట్లు పరిశీలన చేశారు. ఈ సందర్భంగాకంపెనీ నిపుణులకు డ్యాం గేట్లు డిజైన్ సాంకేతిక లోపాలను ఇఇ వివరించారు. ఎఇఇ సిహెచ్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి ఘన సన్మానం

చిన్నాలు దొరను సత్కరిస్తున్న టిఎన్‌యుఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి -మారేడుమిల్లి: : మండలంలోని దేవరపల్లి గిరిజన సంక్షేమశాఖ బాలుర ఉన్నత పాఠశాలలో ఉత్తమ సేవలు అందిస్తున్న ఫిజిక్స్ ఉపాధ్యాయుడు శిరసం చిన్నాలు దొరను తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు లండా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. సంఘం డైరీని అందించారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఉత్తమ అధికారిగా గణతంత్ర దినోత్సవ పురస్కారాన్ని రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్వీకరించిన సందర్భంగా తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం తరపున హర్షం వ్యక్తం చేసి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, టిఎన్ యుఎస్ నాయకులు సిహెచ్ ప్రేమకుమార్, ఎస్ కోటేశ్వరరావు, కె రామన్నదొర, సిహెచ్ ప్రవీణ్, కారం అజేయ్, కుంఖం వీరబాబు, పెనుబల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు...

వార్డు సభ్యురాలు రాజీనామా

ప్రజాశక్తి-చింతపల్లి: పంచాయితి పరిధిలోని నాలుగో వార్డ్ సభ్యురాలు రీమల ఝాన్సీ రాణి రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని ఆమె తన తండ్రి రీమల ఆనంద్ తో కలిసి శనివారం చింతపల్లి ఎంపీడీవో యువిఎస్ శ్రీనివాసరావుకు అందజేశారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు ఆమె తెలిపారు. 2023 ఆగస్టు 19న జరిగిన ఉప ఎన్నికలలో చింతపల్లి పంచాయితి నాల్గవ వార్డు సభ్యురాలుగా టిడిపి బలపరిచిన అభ్యర్థిగా విజయం సాధించారు. సుమారు సంవత్సరం ఆరు నెలలు ఆమె చింతపల్లి నాల్గవ వార్డు సభ్యురాలుగా పదవిలో కొనసాగారు.

రాజీనామా లేఖను ఇస్తున్న వార్డు సభ్యురాలు

స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం

ప్రజాశక్తి -పాడేరు : 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం తలారి సింగి రిపబ్లిక్ డే వేడుకల ప్రాంగణంలో స్వాతంత్ర సమరయోధుల కుటుంబీకులను జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సాలువాలు కప్పి సన్మానించారు. హుకుంపేట మండలం ములియాపుట్టు గ్రామానికి చెందిన మోరి చిన్నయ్య, డి.చింతల వీధి గ్రామానికి చెందిన కొర్రా విశ్వనాధంలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బార్దర్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ, ఐటీడీఏ పీవో వి అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్ పాల్గొన్నారు.

ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర

అరకు ఉత్సవాలతో ప్రజాధనం వృథా

ప్రజాశక్తి అరకులోయ రూరల్:అరకు చలి ఉత్సవాల పేరుతో కోట్లు ఖర్చు పెట్టడాన్ని ఆదివాసీ గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, గిరిజన ఆశ్రమ హాస్టల్ లో చదువుతున్న ఆదివాసీ విద్యార్థిని, విద్యార్థులకు చలి దుప్పట్లు పంపిణీ చేయరు గాని ప్రజాధనం వృధా చేసి చలి ఉత్సవం జరపడం సరికాదన్నారు. పర్యాటక కేంద్రమైన బొర్రా గృహాలు, పద్మాపురం గార్డెన్, చాపరాయి, గిరిజన మ్యూజియం, కొత్తపల్లి జలపాతంలో వస్తున్న ఆదాయంలో కనీసం కనీసం 25 శాతం స్థానిక ఆదివాసీ అభివృద్ధికి ఖర్చు చేయాలన్నారు. బినామీ పేరుతో నిర్మిస్తున్న పెద్ద, పెద్ద లాడ్జీలు, రిసార్ట్స్ నిర్మాణాలను ఆపాలని,1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. టూరిజం శాఖలో స్థానిక ఆదివాసీ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని తెలిపారు. టూరిజం శాఖలో వస్తున్న ఖర్చు అదాయలపై శ్వేత పత్రం విడుదల చేసి వచ్చిన ఆదాయంతో కొంత గిరిజన ప్రాంతం అభివృద్ధికి ఖర్చు చేయాలన్నారు. చలి ఉత్సవాలు పేరుతో కోట్లు ఖర్చులు పెట్టే కన్నా చలికాలంలో చలికి అల్లాడుతున్న 120 గిరిజన సంక్షేమ హాస్టల్ లో చదువుతున్న 50 వేల మంది ఆదివాసీ విద్యార్థిని, విద్యార్థులకు చలి దుప్పట్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.అరకులోయలో ప్రభుత్వం నిర్వహిస్తున్న చలి ఉత్సవాలతో ఆదివాసిలకు ఒరిగేదేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షుడు ఎస్ ధర్మాన పడల్, జిల్లా నాయకులు జి బుజ్జిబాబు,కె బొజ్జయ, ఎస్ చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

జనసేనకు గుర్తింపుపై హర్షం

ప్రజాశక్తి-చింతపల్లి :జనసేన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపునివ్వడంతో పాటు పార్టీకి గాజు గ్లాసు గుర్తులు రిజర్వు చేయడం హర్షనీయమని అల్లూరి, విశాఖ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్లి సీతారాం అన్నారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ,జనసేన పార్టీకి ఈసీ గుర్తింపు లభించడంతోపాటు, గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేయడం జన సైనికులకు ఆనందించదగ్గ విషయమన్నారు. తాజాగా జనసేనకు ఈసీ గుర్తింపు రావడంతో ఇకపై గాజు గ్లాస్ గుర్తును ఆ పార్టీకి మాత్రమే కేటాయించనున్నారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో 100 శాతం విజయం నమోదు చేసిన ఏకైక పార్టీగా జనసేన రికార్డు సాధించిందని తెలిపారు.

దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-చీడికాడ:వరహాపురం గ్రామ సచివాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి సత్తిబాబు జెండా ఎగరవేసి గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం హౌస్ ఆఫ్ పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పురుషోత్తం ఆర్థిక సహాయంతో గ్రామంలో పేద ప్రజలకు సర్పంచ్ గొల్లవెల్లి చిన్నమ్మలు రాజబాబు, పెద్దలు దగ్గుపాటి ఉషారాణి చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. దుప్పట్ల పంపిణీపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

29న పోలవరం నిర్వాసితుల పతాక యాత్రను జయప్రదం చేయండి

సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్

చింతూరులో సిపిఎం మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కిరణ్

ప్రజాశక్తి- అల్లూరి జిల్లా : వచ్చేనెల 1, 2,3 తేదీలలో నెల్లూరులో సిపిఎం రాష్ట్ర మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఐదు ప్రధానమైన సమస్యలపై చర్చించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పతాక యాత్రలు చేపడుతున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన.కిరణ్ తెలిపారు. అందులోభాగంగా ఈ ప్రాంతంలో ప్రధాన సమస్యగా ఉన్న పోలవరం నిర్వాసితుల సమస్యలపై మహాసభలు చర్చించేందుకు ఈనెల 29న విలీన నాలుగు మండలాల్లో మాజీ ఎంపీ పి.మధు సారధ్యంలో పతాక యాత్ర నిర్వహిస్తామని, నిర్వాసితులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఆదివారం చింతూరు సిపిఎం కార్యాలయంలో ముర్రం రంగమ్మ అధ్యక్షతన మండల కమిటీ సమావేశంలో కిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా, పోలవరం నిర్వాసితుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రారంభంలో ఒకటి రెండు గ్రామాలకు కొంత పరిహారం ఇచ్చి చేతులు దులుపుకుంటున్న పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యంగా ఉన్నందున కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి నిధులు రాబట్టి, నిర్వాసితులందరికీ న్యాయం చేసే అవకాశం ఉన్నా, ప్రాజెక్టు గురించి మాట్లాడుతున్నారే తప్ప నిర్వాసితుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రానున్న మూడేళ్లలో పోలవరం నిర్వాసితుల సమస్యలపై పోరాటం చేసే దిశగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్ర మహాసభలలో చర్చ ఉంటుందన్నారు. ఇందులో భాగంగా మహాసభలకు మూడు రోజులు ముందు పోలవరం ముంపు ప్రాంతాల్లో పతాకయాత్ర నిర్వహించి సమస్యలపై నిర్దిష్టంగా అధ్యయనం చేసి మహాసభలో చర్చిస్తామన్నారు.

కూనవరంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి

విఆర్.పురంలో మాట్లాడుతున్న సిపిఎం నేత సున్నం రాజు

ఈనెల 29న బొజ్జరాయి గూడెంలో ప్రారంభమై చట్టి చింతూరు కోడేరు మీదుగా విఆర్ పురం కూనవరం ఎటపాక మండలాల మీదుగా యాత్ర సాగుతుందన్నారు. ఈ సందర్భంగా చింతూరులో జరిగే సభను నిర్వాసితులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్, మండల కార్యవర్గ సభ్యులు మల్లం సుబ్బమ్మ, మోట్టుమ్ రాజయ్య, మండల కమిటీ సభ్యులు మడకం చిన్నయ్య, సవలం కన్నయ్య, పత్రా రమేష్, కారం సుబ్బారావు, సోడి లెనిన్, సోడి చిన్నమ్మి, పాండు నాగార్జున, తెపల్ల లక్ష్మయ్య, మడివి రాజేష్, ఆసు గణేష్, మడకం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కూనవరం : ఈ నెల 29న జరిగే ప్రారంభమయ్యే పోలవరం నిర్వాసితుల పతాక యాత్ర ప్రారంభ సభను జయప్రదం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ పిలుపునిచ్చారు . మండలంలోని బొజ్జరాయి గూడెం నుండి ఈ పతాక యాత్ర ప్రారంభమై, నాలుగు ముంపు మండలాల నిర్వాసితులను కలుస్తూ, వారికి భరోసా కల్పిస్తూ యాత్రను కొనసాగుతుందన్నారు.

గతంలో కూడా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఈ ప్రాంతంలలోనే పోలవరం నిర్వాసితుల కొరకు పాదయాత్రను ప్రారంభించి కాలినడకన విజయవాడ వెళ్లిన ఘనత సిపిఎమ్‌కు ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, పాయం సీతారామయ్య,మడకం నాగమణి, మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, మండల నాయకులు తెల్లం తమ్మయ్య, ఆవుల మురళి,తాలూరి శ్రీనివాసరావు,మాడెం బాబు పాల్గొన్నారు

విఆర్.పురం : పోలవరం నిర్వాసితుల సమస్యలను అధ్యయనం చేసి ఆ సమస్యలపై వచ్చేనెల 1,2,3 వ తేదీలలో నెల్లూరులో జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభల్లో ఉద్యమ పోరాట రూపకల్పన చేసేందుకు సిపిఎంఆధ్వర్యంలో ఈనెల 29 నుంచి నిర్వాసితుల గ్రామాల్లో జరిగే జీపు జీతాను జయప్రదం చేయాలని సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు పిలుపునిచ్చారు.

ఆదివారం రేఖపల్లిలో బొప్పెన భీమయ్య భవన్‌లో పంకు.సత్తిబాబు అధ్యక్షన జరిగిన మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 29న కూనవరం మండలం బొజ్రాయిగూడెం గ్రామంలో నిర్వాసితుల జీపు జాతను సిపిఎం మాజీ ఎంపీ పి మధు ప్రారంభించి జాతాలో పాల్గొంటారని, కూనవరం, చింతూరు, విఆర్ పురం, ఎటపాక మండలాల్లో జరిగే జాతాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు సోయం.చినబాబు, మండల నాయకులు కారం సుందరయ్య, పోడియం శ్రీరామ్మూర్తి, వడ్లాది.రమేష్ , కథల.కొండారెడ్డి, తోడం.రాజు, గుండెపోడి లక్ష్మణరావు, కమ్మచిచ్చు.సత్యనారాయణ సీరపు.తాతబాబు పాల్గొన్నారు.

పరిమితికి మించి బరువుతో పరేషాన్!

ప్రజాశక్తి -సీలేరు: జీకే వీధి మండలం దుప్పిలివాడ నుంచి గిరిజన మాలీలు ఆటోలో పరిమితికి మించి కూరగాయలు లోడ్ చేసి సీలేరు వారపు సంతకు తీసుకువచ్చారు.సీలేరు వారపు సంతలో కూరగాయలు దించుతున్న సమయంలో ఆటో ముందు చక్రాలు పైకి తేలిపోయి ప్రమాదానికి గురైంది. ఈ సంఘటనలో ఎవరికి గాయాలు కాలేదు. అనంతరం ఆటోను ముందు నుంచి దింపే ప్రయత్నం చేసినప్పటికీ ఫలించలేదు. వెంటనే కూరగాయలు వెనకనుంచి కూరగాయలను కిందకు దింపి ఆటోను సరిచేయడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. పరిమితికి మించి ఆటోలో కూరగాయాలను లోడ్ చేయడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని, ఆటో రన్నింగ్‌లో ఉండగా ఇలా జరిగితే పరిస్థితి ఏంటని పలువురు అంటున్నారు. సీలేరు వారపు సంత రోజున ప్రతి ఆదివారం ఇలాంటి పరిస్థితి సర్వసాదారణమని కొందరు అంటున్నారు. ప్రమాదాలు జరగకనంతవరకు ఫర్వాలేక పోగా, ఏదైనా జరిగితే పరిస్థితి ఏంటని కొందరు అంటున్నారు. మార్గమధ్యంలో ప్రమాదం జరిగి ఉంటే ఇబ్బందులు గురయ్యేవారుమని గిరిజనులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఓవర్ లోడ్‌తో ముందు భాగం పైకిలేచి అదుపు తప్పిన ఆటో

126 కిలోల గంజాయి పట్టివేత

ప్రజశక్తి -అల్లూరి జిల్లా : చింతూరు మండలం, మోతుగూడెం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎస్ఐకి వచ్చిన కచ్చితమైన సమాచారంతో పోలీస్ స్టేషన్ ఎదురుగా గల పోలీస్ చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీ చేస్తుండగా, డొంకరాయి వైపు నుండి చింతూరు వైపు వెలుతున్న మారుతీ ఎర్టిగా కార్, అశోక్ లేలాండ్ వ్యాన్‌ల్లో రూ.6.30లక్షల విలువైన 126కిలోల గంజాయి పట్టుబడింది. పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండడాన్ని గమనించిన నిందితులు, కారు, వ్యాన్‌ను దూరంగా ఆపి, ఆయా వాహనాల నుంచి ఆరుగురు వ్యక్తులు దిగి పారిపోవుతుండగా, ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు. విచారణలో, జి.కె వీధి మండలం పెదగొంది గ్రామం నుండి తెలంగాణా పెద్దపల్లి జిల్లాకు గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. 126 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని, రెండు వాహనాలు సీజ్ చేశారు. పట్టుబడిన నిందితుల్లో పెద్దపల్లి జిల్లా కొత్తపల్లికి చెందిన మేరుగు సాదయ్య, పైడి చింతలపల్లికి చెందిన రంగు రమేష్, గుర్రం సురేష్, మల్లాపురానికి చెందిన వడ్ల రాజీవ్, గుడ్ల చంద్రశేఖర్, జగిత్యాల జిల్లా హనుమాన్‌గూడకు చెందిన భోగాఅనిల్‌కుమార్‌గా గుర్తించారు. దాడుల్లో ఎస్ఐ కె.శివ నారాయణ, ఎఎస్ఐ రాజేశ్వరరావు, హెచ్‌సిలు పురుషోత్తం, కొండబాబు, కానిస్టేబుల్ సన్యాసిరావు, ఎఆర్ సిబ్బంది ఉన్నారు.

పోలీసులు పట్టుకున్న గంజాయి, నిందితులు

వాడవాడలా గణతంత్ర వేడుకలు

అరకు సిహెచ్ స్కూల్లో...

ప్రజాశక్తి-అరకులోయ రూరల్:అరకులోయ మండల కేంద్రంలో విద్యా సంస్థలు, పలు పార్టీ కార్యాలయాల కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండా ను ఆవిష్కరణ ఆవిష్కరించారు.అరకులోయ శారద నికేతన్ పాఠశాలలో ప్రిన్సిపల్ విరంజీవి జెండా ఆవిష్కరించారు.గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాల సిహెచ్ స్కూల్లో అరుకు నియోజకవర్గ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడారు. భారత దేశ పౌరులందరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని ప్రతీ ఒక్కరూ బాధ్యతగా నడవాలిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శెట్టి రోషిణి, ఎంపీటీసీలు దురియా ఆనంద్, సమగ్ర శిక్షగుణ్,మండల విద్యాశాఖ అధికారి వంతాల త్రినాధరావు, ప్రధానోపాధ్యాయులు దయానిధి పాల్గొన్నారు.

జి.మాడుగుల మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్, పోలీస్ స్టేషన్లో గణతంత్ర దినోత్సవ వేడుకలునిర్వహించారు, ఈ కార్యక్రమంలో సి ఆర్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, రమణ, ఎస్సై షణ్ముఖరావు పాల్గొన్నారు.

అరకులోయ రూరల్:అనంతగిరిలో ఎంపీడీఓ ఎవిఎ కుమార్, తహసీల్దార్ మాణిక్యం,బాలికల ఆశ్రమ పాఠశాల–2లో ప్రధానోపాధ్యాయురాలు బి మంగమ్మ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు, ఎంపిపి శెట్టి నీలవేణి, స్థానిక సర్పంచ్ సోమేల రూతు హాజరయ్యారు. ఈ సందర్భంగా అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు మాట్లాడుతూ, గణతంత్రం అంటేనే ప్రజలకు రాజ్యాధికారం ఉండే పరిపాలన విధానమన్నారు. గణతంత్ర రాజ్యంలో, ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధుల ద్వారా పరిపాలన జరుగుతుందన్నారు. కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా అంబేద్కర్పై అవమానకరంగా వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సోమేల నాగులు, గిరిజన సంఘం నాయకుడు నరాజీ సురేష్ బాబు, ఆర్బ జగ్గయ్య, పట్నాసి శంకర్రావు, సీనియర్ అసిస్టెంట్ ఈశ్వర్రావు పాల్గొన్నారు.

అనంతగిరిలో...

ముంచింగి పుట్టు :మండలంలోని శారద నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల వివిధ రకాల ఆటపాటలతో పాటు, విన్యాసాలు చేశారు. తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలతో పాటు గ్రామాలలో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు.

చింతపల్లి: చింతపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ మిస్ వినీత దెంక్లే జెండా ఎగరవేశారు,

ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీపీ కోరాబు అనూష, తహశీల్దార్ రవికుమార్,విద్యాశాఖ అధికారి పనసల ప్రసాద్, ఏటిడబ్ల్యూఓ కార్యాల యంలో నాగ జయలక్ష్మి జెండాలను ఎగురవేశారు.

చింతపల్లి పోలీసుస్టేషన్ ఆవరణలో...

డుంబ్రిగుడ:మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖ కార్యాలయంలో, పాఠశాలల్లో అధికారులు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం జరిగిన వేడుకల్లో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రేమ్ సాగర్, తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ నజీబ్, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి రాంబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కండ్రుమ్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కే సంజీవరావు తో పాటు పలు శాఖల కార్యాలయంలో జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సుందర్రావు, అధికారులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్మికులు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టులోని శారదా విద్యా నికేతన్‌లో...

విఆర్.పురం: మండలంలోని రెవన్యూ కార్యాలయం, మండలపరిషత్, సచివాలయం, రేఖపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం, కస్తూర్బా పాఠశాల, వెలుగు, అటవీశాఖ, ఇతర ప్రభుత్వ కార్యాలయాలలో రిపబ్లిక్ డే వేడుకల్లో ఎంపిపికారం.లక్ష్మి, జడ్పిటిసి రంగారెడ్డి సర్పంచ్ పూనం. సరోజినీ పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, రామవరం సర్పంచ్ కారం. బుచ్చమ్మ, సిపిఎం నాయకులు జిల్లా నాయకులు సోయం చిన్నబాబు, మండల నాయకులు పోడియం శ్రీరామ్మూర్తి, ప్రకాశరావు, తాతబాబు రెడ్డి, నాయకులు వీర్ల. నాగేశ్వరావు, పార్టీ నాయకులు విద్యార్థులు అధికారులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు..

మారేడుమిల్లి : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్ జాతీయజెండాను ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో రాజ్యాంగ పీఠక చదివి ప్రతిజ్ఞ చేయించారు. ఎంపిపి స్కూల్ విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపిపి సార్ల లలిత కుమారి, జెడ్పిటిసి గొర్ల బాలాజీ బాబు, పరిపాలన అధికారి రత్నకుమారి,ఉపాధ్యక్షులు, సీనియర్ సహాయకులు ఆనంద్, జూనియర్ సహాయకులు కిరణ్, రేచల్, టైపిస్ట్, మనస్విని, డాక్టర్ సాందీప్ తూతిక, శైలజ, ఎంపిటిసిలు అధికారులు హాజరయ్యారు.

గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ సత్యవేణి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం నీలయ్య ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో హెచ్ఎం రామారావు, బాలికల పాఠశాలలో హెచ్ఎం బిఎస్ కుమార్, కస్తూర్బా పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ మయూరి లక్ష్మి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. విద్యార్థులు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు..

కొయ్యూరు : మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ పాఠశాలలలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండలపరిషత్; ఐసిడిఎస్, మండల విద్యాశాఖ, పోలీస్‌స్టేషన్, పలు విద్యాసంస్థలలో గణతంత్ర వేడుకలు జరిగాయి.కొయ్యూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, డౌనూర్ ఆశ్రమ పాఠశాల ఘనంగా జెండావిష్కరణలు జరిగాయి .

రాజవొమ్మంగి: మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను అన్ని

విఆర్.పురం మండలం రేఖపల్లిలో...

ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. మండలపరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి గోము వెంకటలక్ష్మి ,తాహసీల్దార్ కార్యాలయం కార్యాలయ సిబ్బంది, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ ఎన్ సన్యాసినాయుడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో బాటు అన్ని ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎంలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంపిడిఒ లోపల యాదగిరిశ్వరరావు, ఎంఇఒ సూరారెడ్డి, హెచ్ఎం గోపాలకృష్ణ రమేష్ ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అల్లూరి జిల్లా : చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వైస్ ప్రిన్సిపాల్ ఎం.శేఖర్, .చరిత్ర విభాగాధిపతి బి.శ్రీనివాసరావు, అధ్యాపకులు జి.వెంకటరావు, ఆర్.సిహెచ్.నాగేశ్వరావు, డాక్టర్.వై.పద్మ, కె.శకుంతల, కె శ్రీదేవి, కె.శ్రీలక్ష్మి, జి.హరతి, కె.శైలజ, జి.సాయి కుమార్, యన్.రమేష్, రామ్మోహన్ రావు, రాజబాబు, యస్.వి.వి.యస్.యన్. మూర్తి, సంగమనాయుడు, శీనయ్య, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సీలేరు: సీలేరు పోలీస్ స్టేషన్లో కొర్ర కమల సిఆర్పిఎఫ్ పోలీసులు జాతీయ పతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థులకు మిఠాయిలు వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఏపీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ బుచ్చిబాబు, బాలికల ఆశ్రమ పాఠశాలో హెచ్ఎం నాగశకుంతల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలోహెచ్ఎం కాలేశ్వరం డి ఏ వి పాఠశాలలో ఎల్ఎంసి చైర్మన్, ఎపి జెన్కో ఎస్సీ సివిల్ చంద్రశేఖర్ రెడ్డి, సీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలో వి. శంకరరావు, సప్పర్ల బాలుర ఆశ్రమ పాఠశాలో వి ప్రసాదరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచి దుర్జో జాతీయ పతాకావిష్కరణ చేశారు. విద్యార్థులు జాతీయ గీతాలు ఆలాపించారు. దేవరపల్లి పంచాయతీ మంగళ పాలెం ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో సిపిఎం నాయకులు స్కూల్ కమిటీ చైర్మన్ గొడుతూరి సత్యనారాయణ, హెచ్ఎం గిరిబాబు జెండా ఆవిష్కరణ చేసి గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థులు జాతీయ గీతాలు ఆలాపించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు గొడుతూరి సన్యాసి పడాల్ వివో సిరిబాల శోభన్ బాబు పలాస బాలరాజు రవికుమార్ వెంకటేష్ సాగిన పరమేశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు.

కొయ్యూరు పాఠశాలలో...

నేరాలు ఘోరాలు

దగ్ధమైన పాకను పరిశీలిస్తున్న నాయకులు

పశువుల పాక దగ్ధం

ప్రజాశక్తి -హుకుంపేట:మండలంలోని బారామసి పంచాయతీ నీలంపుట్టు గ్రామంలో శనివారం రాత్రి జరిగిన ఘటనలో పశువుల శాల దగ్ధం కావడంతో రెండు పశువులు దహనం అయ్యాయి. పలాసి పిన్నయ్య అనే రైతు పశువుల శాలకు నిప్పు అంటు కోవడతో రెండు ఆవులతో సహా పశువుల శాల దగ్ధం అయ్యింది. రాత్రి చలి మంటలు కాగుతూ వదిలేయడంతో పశువుల శాల కాలిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఎడ్లు కాలి పోవడంతో ఆ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అయ్యారు.ఈ విషయం తెలుసుకొని స్థానిక సర్పంచ్ లకే రూప దేవి, నాయకులు మండల ప్రెసిడెంట్ కొర్ర తులసి రావు, ఉమ్మడి విశాఖ జిల్లా కార్యనిర్వాహన కమిటీ సభ్యులు పరదాని సురేష్ మజ్జి నాగేష్ పొట్టంగి బాబురావు, సెక్రటరీ పరమేశ్వర రావు, వెటర్నరీ అసిస్టెంట్ పరుశురాం ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

పిల్లలతో సహా తల్లి ఆత్మహత్యాయత్నంలో..

ఇషిత మృతి

ప్రజాశక్తి- భీమునిపట్నం : పురుగుల మందు తాగి అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జివిఎంసి రెండో వార్డు ఆదర్శనగర్, గొల్లవీధికి చెందిన ఐదేళ్ల బాలిక ఇషిత పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందినట్లు సిఐ సుధాకర్ తెలిపారు. పురుగుల మందు తాగి తల్లి మహంతి మాధవి (25), 18 నెలల చిన్న కుమార్తె రితిక్ష శనివారం మృతి చెందిన విషయం విధితమే. ఈ ఘటనలో చికిత్స పొందుతున్న పెద్ద కుమార్తె ఇతిష కూడా ఆదివారం మృతిచెందారు. మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పురుగుల మందు తాగిన ఘటనలో తల్లి, ఇద్దరు కుమార్తెలు మృతి చెందడం స్థానికులను తీవ్రంగా కలచి వేసింది. ఎస్ఐ జి.హరీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కేసుల మధ్యవర్తిత్వానికి శిక్షణ

ప్రజాశక్తి-లీగల్ : కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వం వహించడంలో న్యాయవాదులకు సోమవారం నుంచి శుక్రవారం వరకు శిక్షణ ఇచ్చేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లాప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ శిక్షణలో 22 మంది విశాఖపట్నం న్యాయవాదుల సంఘం సీనియర్ న్యాయవాదులు, విరమణ పొందిన ఎనిమిది మంది సీనియర్, జూనియర్ న్యాయమూర్తులు శిక్షణ పొందనున్నారు. ఈ నెల 27 నుంచి 31వ తేదీ శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టుకు చెందిన సీనియర్ మీడియేషన్ ట్రైనర్స్ ఆర్.రతన్‌తార, సత్యారావు శిక్షణ ఇవ్వనున్నట్లు విశాఖపట్నం జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎం.వెంకటశేషమ్మ తెలిపారు. శిక్షణ పొందిన వారితో భవిష్యత్తులో కేసుల పరిష్కారాలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి -తగరపువలస : ప్రస్తుత పోటీ ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింతగా అందిపుచ్చుకోవాలని స్థానిక అవంతి ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎ.చంద్రశేఖర్ ఇంజినీరింగ్ విద్యార్థులకు సూచించారు. 'భారత దేశాన్ని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగంలో విశ్వ గురువుగా నిలబెట్టే దిశగా కట్టుబడి ఉన్నాం' అంటూ ఆదివారం కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ చంద్ర ఃశేఖర్ మాట్లాడుతూ, కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ బి మురళీకృష్ణ మాట్లాడుతూ, యువతలో చైతన్యం తీసుకొచ్చేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు.

సీలేరులో చలి మంట కాగుతున్న ప్రజలు

చలితో గిరిజనం గజగజ

ప్రజాశక్తి - సీలేరు: జికెవీధి మండలం సీలేరు పరిసర ప్రాంతాల్లో రోజురోజుకూ చలి తీవ్రత అధికమవుతుంది. రాత్రి వేళ చలి తీవ్రత స్వల్పంగా ఉన్నప్పటికి, తెల్లవారుజాము నాలుగు గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు చలి తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారు. ప్రతి ఏడాది నవంబర్ నుంచి ప్రారంభమై డిసెంబర్ చివరి నాటికి చలి తగ్గుముఖం పట్టేది. ఈ ఏడాది వాతావరణంలో మార్పులు చోటుచేసుకుని నవంబర్ డిసెంబర్ నెలల్లో అల్పపీడనం ప్రభావం కారణంగా మబ్బులతో కూడిన వాతావరణం నెలకొని చలి తీవ్రత అధికంగా ఉండేది. వాతావరణంలో పగలు రాత్రి వాతావరణంలో హెచ్చుతగ్గులు అవుతూ చల్లటి చిరుగాళ్లు వీచేవి దీంతో ప్రజలు అనేక ఇబ్బందులుకు గురయ్యేవారు అయితే ఈనెలలో చలి తీవ్రత అధికంగా ఉండడంతో సీలేరు పరిసర ప్రాంతాల ప్రజలతోపాటు సరిహద్దు ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారు. రాత్రి సమయంలో తెల్లవారుజాము నుంచి చలి మంటలు వేసుకొని ఉపశమనం పొందే పరిస్థితి నెలకొంది. సంకాంతి పండుగ తర్వాత సాదారణంగా తగ్గుముఖం పట్టాల్సిన చలి, తగ్గకపోగా కొనసాగుతుండడంపై ఇబ్బందులు పడుతున్నారు. సీలేరు నది పరివాహ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులు చలి తీవ్రతకు తాళలేక ఇళ్లకే పరిమితం అవుతున్నారు.

అనాథాశ్రమానికి పండ్లు అందజేత

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కొబ్బరితోట ప్రాంతంలోని విద్యార్థి ట్యూషన్ సెంటర్‌లో చదువుతున్న విద్యార్థులు గత ఏడాది తీసుకున్న నిర్ణయంలో భాగంగా వన్ టౌన్ ఏరియాలో ఉన్న అనాథాశ్రమానికి పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ట్యూషన్ సెంటర్ నిర్వాహకులు ఎం.ఎల్లాజీ మాట్లాడుతూ ట్యూషన్ సెంటర్ విద్యార్థులు ప్రతి ఏటా తమ పుట్టినరోజులకు చాక్లెట్లు పంచకుండా ఆ డబ్బులు దాచుకొని, ఈ విధంగా ప్రతి ఏటా ఏదో ఒక సేవా కార్యక్రమం చేస్తున్నారని తెలిపారు. సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా కౌసల్య కౌన్సెలింగ్ సెంటర్ వార్షికోత్సవం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఎంవిపి.కాలనీలోని కౌసల్య కౌన్సెలింగ్ సెంటర్ ద్వితీయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని విశాఖ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. వ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలుపై డాక్టర్ ఎన్ఎన్.రాజు ప్రసంగించారు. మత్తు పదార్థాల బారిన పడి యువత తమ భవిష్యత్తును పాడు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోందని, వాటికి దూరంగా ఉండాలని కౌసల్య కౌన్సెలింగ్ సెంటర్ నిర్వాహకులు, మానసిక వైద్యులు డాక్టర్ నిహాల్ సూచించారు.

మాంసం దుకాణాలకు జరిమానా

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : గణతంత్ర దినోత్సవం రోజున జివిఎంసి పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా తెరిచిన మాంసం దుకాణాల నుంచి అపరాధ రుసుం వసూలు చేసి, మాంసం, చికెన్, చేపలను స్వాధీనం చేసుకున్నామని జివిఎంసి చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ ఎన్.కిషోర్ కుమార్ తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జివిఎంసి పరిధిలో తెరిచిన చికెన్, మటన్, చేపల దుకాణాలపై వెటర్నరీ అధికారులు దాడులు నిర్వహించారు.

పలువురికి సేవా పురస్కారాలు

ప్రజాశక్తి -మారేడుమిల్లి : మారేడుమిల్లి ఎంపిడిఒ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ అధికారిగా పురస్కారం అందుకున్నారు. మారేడుమిల్లి ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి గిరిజనుల శ్రేయస్సు కోసం శ్రీనివాస విశ్వనాథ్ శ్రమించారని పేరుంది. ప్రభుత్వం అమలు చేసున్న సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలు మండలంలో సమర్థవంతంగా అమలు చేయడంతోపాటు స్థానిక గిరిజనుల స్వయం పాలనకు పెద్దపీఠం వేశారు. ప్రభుత్వ లక్షానికి అనుగుణంగా మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో పీసా గ్రామసభలు సమర్థవంతంగా నిర్వహించి ఉన్నత అధికారుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. గ్రామ పంచాయతీలు, సచివాలయాలు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ఉపాధి గ్రామీణ హామీ పథకం పనులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి సిబ్బందిని అప్రమత్తం చేయడంతో పాటు శాఖాపరమైన ప్రగతి కనపర్చడంలో శ్రద్ధ చూపించి మారేడుమిల్లి మండలాన్ని అభివద్ధి పథంలో ఉంచడానికి కృషి చేసారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో మండలాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో ఉంచారు. తాగునీటి సమస్యలు పరిష్కరించి, వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ కనపర్చి ప్రజలు, ప్రజా ప్రతినిధుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. ఈనేపథ్యంలో ఎంపిడిఒ శ్రీనివాస విశ్వనాథ్‌కు పురస్కారం దక్కడంపై హర్షం వ్యక్తమౌతోంది. రంపచోడవరం జూనియర్ కాలేజీ ప్రాంగణంలో రంపచోడవరం ప్రాజెక్ట్ అధికారి కట్ట సింహాచలం, ఎమ్మెల్యే మిరియాల శిరీష, ఉన్నత అధికారుల నుంచి ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.ఉత్తమ అధికారిగా ఎంపికైన ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్ ను ప్రజా ప్రతినిధులు, అధికారులు, కూటమి పార్టీ నాయకులు అభినందించారు.

మారేడుమిల్లి పంచాయతీ కార్యదర్శి పి విజయ్ కుమార్, కుట్రవాడ సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ వినోద్ కుమార్, పుల్లంగి పంచాయతీ కార్యదర్శి డి కిషోర్ బాబు, సున్నంపాడు పంచాయతీ కార్యదర్శి దేవి శ్రీ శబరి గిరిజనులకు చేస్తున్న సేవలకు ఉత్తమ సేవ పురస్కారాలు అందుకున్నారు.

కొయ్యూరు : కొయ్యూరు ఎటిడబ్ల్యుఒ క్రాంతికుమార్‌కు గణతంత్ర దినోత్సవం రోజున ఉత్తమ అధికారిగా అవార్డు రావడంపై హర్షం వ్యక్తమౌతోంది. క్రాంతికుమార్ అందించిన ఉత్తమ సేవలకు ఆదివారం పాడేరులో గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ దినేశ్ కుమార్, ఐటిడిఎ పిఒ వి.అభిషేక్ నుంచి ఉత్తమ ఉద్యోగి అవార్డు, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఎటిడబ్ల్యుఒ క్రాంతికుమార్‌ను పలువురు అభినందించారు.

రాజవొమ్మంగి: విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన స్థానిక తాహశీల్దార్ అల్లు సత్యనారాయణ ఆదివారం జిల్లా కలెక్టర్ దినేష్

సేవా పురస్కారం అందుకుంటున్న ధర్మయ్య

కుమార్ నుంచి గణతంత్ర దినోత్సవ ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. మండలంలో భూ సమస్యల పరిష్కరించడంలో, అ లాగే రెవెన్యూ సదస్సులు నిర్వహించడంలో విశేషకృషి చేసినందుకు జిల్లా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నట్లు రెవెన్యూ సిబ్బంది తెలిపారు. తాహశీల్దార్ సత్యనారాయణను పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, తాహశీల్దార్ కార్యాలయ సిబ్బంది అభినందించారు.

ముంచింగిపుట్టు: మండలంలో కిలగడ పిహెచ్సి డాక్టర్ శిరీష పుష్పకు, ముంచింగి పుట్టు సిహెచ్‌సిలో విధులు నిర్వహిస్తున్న డిజిటల్ అసిస్టెంట్ దేవుడమ్మ, ఏఎన్ఎం పాంగి లక్ష్మీలు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

డుంబ్రిగుడ:మండల కేంద్రంలోని స్థానిక పోతంగి పంచాయతీ విఆర్ఓ జి సత్యనారాయణ ఉత్తమ అవార్డు అందుకున్నారు. పాడేరులో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ విఆర్‌వోకు ఉత్తమ అవార్డును అందజేశారు. ఉత్తమ అవార్డు అందుకున్న వీఆర్వోకు స్థానిక పంచాయతీ గిరిజనులు, రెవెన్యూ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

అరకులోయ రూరల్:అరకులోయ మండలం లోతేరు పంచాయితీ వంతలగూడ గ్రామానికి చెందిన అల్లూరి జిల్లా ట్రైబల్ డిసిబుల్ సొసైటీ అధ్యక్షుడు బిబి ధర్మయ్యకు ఉత్తమ సేవ పురస్కారం లభించింది. కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవ పురస్కార ప్రశంసా పత్రాన్ని ధర్మయ్య స్వీకరించారు.

అవార్డు స్వీకరిస్తున్న ఎంపిడిఒ శ్రీనివాస విశ్వనాథ్


కలెక్టర్ నుంచి అవార్డు స్వీకరిస్తున్న తహశీల్దార్ సత్యనారాయణ

ఉపాధ్యాయులు లేకపోవడంతో పాఠశాల బయట ఉన్న విద్యార్థులు

గైర్హాజరు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి - సీలేరు: విధులకు డుమ్మ కొట్టిన ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యా కమిటీ చైర్మన్ శుక్రి రాము, వైస్ చైర్మన్ సిహెచ్ సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ జీకే వీధి మండలం దుప్పిలివాడ పంచాయతీ రాళ్లగెడ్డ ఎంపిపి పాఠశాలలో ఉపాధ్యాయులు ట్రైనింగ్ పేరుతో సంక్రాంతి నుంచి ఇప్పటివరకు విధులకు డుమ్మా కొట్టారని ఆరోపించారు. ఈ పాఠశాలలోకనకరాజు అతని భార్య సంతోష్ కుమారి అనే ఇద్దరు ఉపాధ్యాయులకు పనిచేస్తున్నారన్నారు. సంక్రాంతి. పండగ సెలవుల తర్వాత ఇప్పటి వరకు పాఠశాలకు విధులకు సకాలంలో హాజరు కాకపోవడంతోపాటు ఇలా రోజుల తరబడి గైర్హాజరైనా వీటిని పర్యవేక్షించాల్సిన ఎంఇఒలు సత్యనారాయణ, రామన్న ఇద్దరు ఉన్నప్పటికీ పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలా జరుగుతోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టి, విచారణ రిపి బాధ్యులందరిపైనా చర్యలు తీసుకోవాలినవిధులకు డుమ్మ కొట్టిన ఉపాధ్యాయులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని విద్యాకమిటీతోపాటు.గ్రామస్తులు దొరగురు ముక్కి రాజేష్ తదితరులు డిమాండ్ చేశారు. దీనిపై ఎంఇఒ 2 మాడిరామన్నను ప్రజాశక్తి వివరణ కోరగా రాళ్లగెడ్డ ఎంపిపి పాఠశాల ఉపాధ్యాయుడు కనకరాజు ఈనెల 21 నుంచి 25 వరకు ఎఫ్ఎల్ఎన ట్రైనింగ్‌కు వెళ్లారన్నారు. మరొక ఉపాధ్యాయురాలు సంతోష్ కుమారి విధుల్లో ఉండాలని తెలిపారు. దీనిపై పరిశీలన జరిపి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ పురస్కారంపై హర్షం

ప్రజాశక్తి-రాజవొమ్మంగి:ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ పురస్కారాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంపై స్థానిక ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు మోర్తా బుజ్జి ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం రాజవొమ్మంగిలో సంబరాలు జరుపుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో మాదిగల సమస్యల పరిష్కారానికి మందకృష్ణ చేస్తున్న పోరాటం స్ఫూర్తిదాయకమని బుజ్జి అన్నారు. మందకృష్ణ అడుగుజాడల్లో అందరం నడిచి,మాదిగ ఉప కులాల హక్కులు, ఎస్‌సి వర్గీకరణ చట్టబద్ధత సాధనకు కృషి చేద్దామన్నారు. యూనియన్ మండల నాయకులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్, రాజ్యాంగ పరిరక్షణకు పోరాటం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : వైజాగ్ స్టీల్‌ప్లాంట్, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాల్సి ఉందని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్‌పర్సన్స్ అసోసియేషన్ నాయకులు జివిఎన్.చలపతి అన్నారు. ఆదివారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టీల్‌ప్లాంట్, రాజ్యాంగ రక్షణ కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ హయాంలో మానవ హక్కులకు విఘాతం కలుగుతోందన్నారు. రాజ్యాంగానికి తూట్లు పొడిచేలా పాలకుల విధానాలు ఉన్నాయన్నారు.

రాష్ట్ర నాయకులు కె.సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలను, కార్మికులను, పెన్షనర్లను పట్టించుకోకుండా తనదైన శైలిలో గ్లోబల్ ప్రచారం చేస్తోందన్నారు. ప్రజల్లో చీలికలు తెచ్చి పబ్బం గడుపుకుంటోందని విమర్శించారు. బడా పెట్టుబడిదారులకు రాయితీలు ఇస్తున్నారన్నారు. జిల్లా కమిటీ సభ్యులు వై.అప్పారావు మాట్లాడుతూ కార్మిక హక్కులు హరించబడుతున్నాయన్నారు. సీనియర్ సిటిజన్లకు ఇచ్చే రైల్వే రాయితీని మోడీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. పెన్షనర్ల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో ఎంవి.త్రినాథ్, రాం ప్రభు, వి.తులసీరాం, అనపర్తి అప్పారావు, ఎస్.సూరప్పడు పాల్గొన్నారు.